# ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

## పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్




ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు, భారతీయ జనతా పార్టీ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు పిలుపుమేరకు ఫీజు బకాయి, బిజెపి లడాయి ఫీజు రియంబర్స్ మెంట్ కింద ప్రభుత్వం 15,000 వేల కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని వైశ్యభవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు, ఈసందర్భంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు చేపట్టిన ఫీజు బకాయి బిజెపి లాడాయి కార్యక్రమాన్ని నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం వలన బిజెపి పార్టీ ఆఫీసులోనే రెండు రోజుల నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించవలసిన ఫీజు రియంబర్స్ మెంట్ 15వేల కోట్ల రూపాయలను చెల్లించకుండా చెల్లించకుండా జాప్యం చేస్తున్నందున విద్యార్థుల భవిష్యత్తులో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బకాయి పడిన ఫీజు రియంబర్స్ మెంట్ మరియు స్కాలర్షిప్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు.. ఈ పత్రిక సమావేశములో బిజెపి ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, బిజెపి జిల్లా పదాధికారులు శనిగరపు రమేష్, గర్రెపల్లి నారాయణస్వామి, కామనీ రాజేంద్రప్రసాద్, వేల్లంపల్లి శ్రీనివాస్ రావు, ఎల్లంకి రాజు, మాట నర్సింగం, చాతరాజు రమేష్, జంగ చక్రధర్ రెడ్డి, కొమ్ము తిరుపతి యాదవ్, నాగుల మల్యాల తిరుపతి, పర్స సమ్మయ్య, పల్లె ఓదెలు, భూషణవేణి శ్రీనివాస్, కంకణాల జ్యోతిబసు, కందునూరి కుమార్ గజబింకర్ పవన్, చిట్టవేణి సదయ్య, భూసారపు సంపత్, గుడ్ల వెంకటేష్ నూనె మహేష్ పటేల్, బుర్ర సతీష్ గౌడ్, శేఖర్ మాస్టర్, ఆగండ్ల శంకర్,శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, తోట శ్రీనివాస్, సిలువేరు ఓదెలు, పోచంపల్లి ఈశ్వర్, దేశెట్టి సాయికుమార్, కావేరి లచ్చయ్య, కోయల్కర్ నాగరాజు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ ను అరెస్టు చేసిన దామెర పోలీసులు



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా, వారి బంగారు భవిష్యత్తును కాపాడటంతో పాటు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయాలకు పాల్పడే వారిని నియంత్రించి గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది.ఇందు లో భాగంగా ఈస్ట్జోన్ డిసిపి అంకిత్కుమార్ అధ్వర్యంలో దామెర పోలీసు లు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్కు పాల్పడుత్ను నిందితుడుని అదుపులోకి తీసుకోని విచార ణ చేయగా గంజాయి కోనుగో లు,విక్రయాలకు సంబంధించి కీలక వివరాలను వెలుగులోకి వచ్చాయి.ముదిగొండ నాగేశ్వర్ రావు,వయస్సు 55, పులుకుర్తి గ్రామం, దామెర మండలం, హన్మకొండ జిల్లా. ఇతను సులభంగా డబ్బు సంపాదిం చాలనే ఉద్దేశ్యంతో నిందితుడు తనకు వున్న నెట్వర్క్ ద్వారా ఒడిషా రాష్ట్రానికి చెందిన రమేష్ మరియు సుధాకర్ వద్ద తక్కువ ధరకు గంజాయి కోనుగోలు చేసి తెలంగాణ, మహరాష్ట్ర, కర్ణాటక, అంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి నిందితులు ఉర్దు, రాందాస్ శేషరావు బీరదార్ , అక్లీం, షారుఖ్ ఖాన్, షేక్ అక్బర్, సునావత్ రాజుల ద్వారా ఎక్కువ ధరకు విక్రయించి నట్లుగా ప్రాధమిక విచారణలో వెల్లడైంది. పోలీసులు పట్టు బడిన నిందితుడు ఇచ్చిన సమాచారం పోలీసులు అతని ఇంటి నుండి సుమారు భారీ మొత్తంలో సుమారు 1కోటి 25లక్షల రూపాయల విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకోబడింది. దీనికి సంబంధించి పోలీసులు దర్యాప్తు చేపట్టడంతో పాటు పోలీసులకు పట్టు బడిన నిందితుడు నాగ్వేశ్వర్ రావు నుండి గంజాయి కోనుగోలు చేసిన మిగితా రాష్ట్రాలకు చెందిన నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగింది.మత్తు పదార్థాల అక్రమ రవాణాతో పాటు వినియోగంపై తెలంగాణ పోలీస్ విభాగం అత్యంత కఠినంగా వ్యవహరి స్తోంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడు కోవడంతో పాటు, విక్రయదా రులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాము. మత్తు పదార్థాల కట్టిడికై ప్రజలు సైతం వంతు సహకారం అందించా లని ప్రధానంగా ఎవరైన గంజాయి విక్రయాలకు పాల్పడిన, వినియోగించిన స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.గంజాయి స్మగ్లర్ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసిపి సతీష్ బాబు, శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ సంతోష్, దామెర ఎస్.వ వీరభద్రరావు, శాయంపేట ఎస్.ఐ పరమేశ్వర్, పరకాల ఎస్.ఐ రఘుపతితో పాటు ఏఏఓ సల్మాన్ పాషా, దామెర, శాయంపేట కానిస్టేబుళ్ళను మన స్ఫూర్తిగా అభినందిస్తు న్నాను.

# చోరీ కేసులో నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు




డి ఆర్ స్వామి ప్రత్యక సాక్షి రామకృష్ణపూర్

తిమ్మాపూర్ పద్మావతి కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ చేసిన నిందితుడిని రామకృష్ణాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ కు చెందిన శోభారాణి–తిరుపతి దంపతులు ఈ నెల 20న హైదరాబాద్ లోని కూతురు ఇంటికి వెళ్లారు.


తిరిగి ఈ నెల 24న వచ్చి చూడగా ఇంట్లో రూ.5వేల విలువగల వస్తువులు చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాహన తనిఖీలలో అనుమానస్పదంగా ఉన్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించాడు. నిందితుడు పై కేసు దర్యాప్తు కొనసాగుతుందని ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

# రైస్ మిల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

## ఐఎన్టీయూసీ నేషనల్ సెక్రటరీ బాబర్ సలీం పాషా హామీ

ప్రత్యక్ష సాక్షి ,సుల్తానాబాద్

సుల్తానాబాద్ ప్రాంతంలోని రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్టీయూసీ నేషనల్ సెక్రటరీ బాబర్ సలీం పాషా హామీ ఇచ్చారు. మంగళవారం రామగుండంలోని ఎన్టీపీసీలో ఆయనను ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ రైస్ మిల్ కార్మిక నాయకులు కలిసి, కార్మికుల సమస్యలపై రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న తక్కువ జీతభత్యాలు, అధిక పని గంటలు, పని ఎదురవుతున్న ఇబ్బందులు, కార్మిక హక్కుల అమలు తదితర సమస్యలను బాబర్ సలీం పాషా దృష్టికి కార్మిక నాయకులు తీసుకెళ్లారు. కొన్ని సంవత్సరాలుగా రైస్ మిల్లుల్లో కార్మికులు శ్రమిస్తున్నప్పటికీ, వారి శ్రమకు తగిన వేతనాలు, సౌకర్యాలు అందడం లేదని వివరించారు.రైస్ మిల్లుల యాజమాన్యాల వద్ద కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కార్మిక సంఘాల ద్వారా మరింత పోరాటం చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించుకుంటూ, వారి శ్రమకు అనుగుణంగా వేతనాలు



చెల్లించకపోవడం, సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం వహించడం వంటి అంశాలను ప్రస్తావించారు. కార్మిక నాయకులు వివరించిన సమస్యలను బాబర్ సలీం పాషా సానుకూలంగా స్పందించి రైస్మిల్ కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐ ఎన్ టి యు సి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల, రైస్ మిల్ కార్మిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ప్రాంతానికి చెందిన రైస్ మిల్ కార్మిక నాయకులు పురం హరికిషన్ రావు వేగోళం శంకర్ గౌడ్, చొప్పరి శ్రీనివాస్, పోషవేణి బాలకిషన్, రెడ్డి ఐలయ్య, చొప్పరి వెంకటేష్, కంకణాల మహేష్,రైస్ మిల్ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జాక్ ఉద్యమానికి మంథనిలో ఉద్యోగుల మద్దతు..




టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

తెలంగాణ ప్రభుత్వ ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల న్యాయ మైన సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జాక్ రాష్ట్ర కమిటీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం మంథని యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జాక్ పెద్దపల్లి జిల్లా చైర్మన్ మరియు జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని సంఘాలు ఒకే వేదికపై ఐక్యంగా నిలవడం చారిత్రా త్మకమని అన్నారు. పి ఆర్ సి అమలు, పెండింగ్లో ఉన్న 6 డి ఎలు విడుదల, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరణ, హెల్త్ కార్డుల సమర్థ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఉపాధ్యా యుల బదిలీలు, పదోన్న తులు వంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 27న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేసి, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం, సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహా ధర్నాలో భారీ సంఖ్యలో పాల్గొనాలని ఇది ఒక్క సంఘం ఉద్యమం కాదని, ప్రతి ఉద్యోగి, ఉపా ధ్యాయుడు, పెన్షనర్, కార్మి కుడి ఆత్మగౌరవ ఉద్యమ మని పిలుపునిచ్చారు.

తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జాక్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్, టిజీఓ జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ మాట్లాడుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి న్యాయమైన హక్కులు సాధించుకునే వరకు ఉద్యమం కొనసాగు తుందని స్పష్టం చేశారు. మంథని డివిజన్ ఉద్యో గులు ఆగస్టు 27 జిల్లా ధర్నాకు భారీ సంఖ్యలో తరలివచ్చి ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘాల నాయ కులు మాట్లాడుతూ ఉద్యమ కార్యాచరణకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ ల జిల్లా సంఘం నుండి కార్యదర్శి ఆయిరెడ్డి సందీప్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, సౌమ్య, స్వప్న, ప్రవీణ్, శ్రీనివాస్ , టీజీఓ సంఘం కార్యదర్శి సురేష్, శ్రీనివాస్ , రవీంద్రనాథ్, సాజిద్, మంథని యూనిట్ టీఎన్జీఓ అధ్యక్షులు నూకల శంకర్, కార్యదర్శి పవన్, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గండు కృష్ణమూర్తి , మంథని యూనిట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని




సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 7వ డివిజన్లో హంటర్ రోడ్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైనవని, అందులోనూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు. మెడికవర్ ఆసుపత్రి యాజ మాన్యం ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయ మని పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యులకు,నిర్వాహకులకు, 7వ డివిజన్ ప్రజాప్రతి నిధులు, నాయకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# వెంకటస్వామికి కురుమల ఘన సన్మానం..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలోని బార్ధన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోరే వెంకటస్వామి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం రోజున రామ్ క్లేవ్ లోని వారి స్వగృహానికి వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్లు, అన్న రాజు కురుమ మండల నరసింహ రాములు కురుమ నరిగె శ్రీను కురుమ బండారి అరవింద్ కురుమ మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చీర అశోక్ కురుమలు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి వెంకటస్వామిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్న రాజు కురుమ మాట్లాడుతూ వెంకటస్వామి బార్ధాన్ మర్చంట్ అసోసియేషన్ సంబంధించిన ప్రతి విషయంలో మీరు ముందుంటూ సంఘం అభివృద్ధి పథంలో నడపాలని మరెన్నో పదవులకు అధిరోహించాలని వారు తెలిపారు.

# అన్నదానం మహాదానం..

ప్రత్యక్ష సాక్షి. కల్వకుర్తి

అన్నదానం మహాదానమని భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ బావాండ్ల మధు అన్నారు. మంగళవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు అన్నదానం చేయడం ఎంతో మంచి విషయం అన్నారు. లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవలు మరింత ముందుకు తీసుకెళ్లాలని మధు కోరారు. 400 మందికి అన్నదానం




చేశారు.ఈ సందర్భంగా క్లబ్ తాజా మాజీ అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ సామాజిక సేవలో విభిన్నంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. అన్నదానానికి సహకరించిన మదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దార మౌని గణేష్ నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, రాజు, శ్రీశైలం, భీమయ్య, బాలయ్య, భీమ్లా నాయక్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# పెగడపల్లిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు..

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లాపెగడపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా సుమారు రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనం ద్వారా చిన్నారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అనంతరం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణ వంటి సేవలు అందుతున్నాయని పేర్కొన్నారఅర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు




తీసుకుంటున్నామని, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ పెగడపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

# మోడల్ స్కూల్ కు క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి

## వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా వెల్కటూర్ మండలం కుమ్మరిపల్లె మోడల్ స్కూల్ విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి ఉన్న క్రీడా మైదానం లేకపోవడంతో ఆడ లేక పోతున్నారని, మోడల్ స్కూల్ ప్రాంగణంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఓ ప్రకటనలో కోరారు. మోడల్ స్కూల్ లో సుమారు ఏడువందల అరవై ఎనిమిది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు . ఫలితాల్లో జిల్లాలోనే టాప్ వన్ స్థానం లో ఉండగా క్రీడల్లో వెనుకబడిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. గత రెండు మాసాల క్రితం పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు క్రీడ మైదానం ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి, అమలు పరచడం మరిచారని గుర్తు చేశారు. పాఠశాల పక్కనే క్రీడా మైదానానికి సరిపడే స్థలం ఉన్నందున మంత్రిగారు ఇప్పటికైనా



స్పందించి చొరవ తీసుకొని విద్యార్థుల సౌకర్యార్థం క్రీడ మైదానం ఏర్పాటుకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# నల్ల జీలకర్రలో అనేక లాభాలు..!




జీలకర్రను మనం ఎప్పటి నుంచో వంట ఇంటి పోపు దినుసుగా ఉపయోగిస్తున్నాం. జీలకర్రను నిత్యం అనేక వంటల్లో వేస్తుంటారు. జీలకర్రను కూరల్లో వేస్తే కూరలు చక్కని వాసన వస్తాయి. రుచిగా కూడా ఉంటాయి. అయితే జీలకర్రలో మరో రకం జీలకర్ర కూడా ఉంటుంది. అదే నల్ల జీలకర్ర. దీన్ని చాలా మంది చూసి ఉండరు. కానీ నల్ల జీలకర్రను కూడా మనం ఉపయోగించవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. నల్ల జీలకర్రను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుండాలి. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. నల్ల జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ వీటిల్లో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

కీళ్ల నొప్పులు, వాపులకు..: నల్ల జీలకర్రలో అధికంగా ఉండే థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటుంది. అందువల్ల ఈ జీలకర్రను వేసి మరిగించిన నీళ్లను రోజూ సేవిస్తుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నల్ల జీలకర్రలో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు ఉంటాయి. అంటే దీన్ని తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. నల్ల జీలకర్రలో ఉండే సమ్మేళనాలు ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. నల్ల జీలకర్రను తీసుకుంటే అలర్జీలను సైతం తగ్గించుకోవచ్చు. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఊపిరి సరిగ్గా పీల్చుకుంటారు.

షుగర్ ఉన్నవారికి..: అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి నల్ల జీలకర్ర ఎంతగానో మేలు చేస్తుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్రను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతోపాటు ట్రై గ్లిజరైడ్స్ కూడా తగ్గుతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

క్యాన్సర్ కణాలకు ఔషధం..: నల్ల జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. సైంటిస్టులు జంతువులపై చేసిన పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైంది. నల్ల జీలకర్ర నుంచి తీసిన నూనె కూడా మనకు లభిస్తుంది. దీన్ని వాడడం వల్ల అనేక చర్మ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మొటిమలు, గజ్జి, తామర, దురద, సోరియాసిస్ వంటి సమస్యలకు ఈ నూనె చక్కగా పనిచేస్తుంది. గాయాలు, పుండ్లను త్వరగా మానేలా కూడా చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర నూనె జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తుంది. శిరోజాలకు దీన్ని రాస్తుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. ఇలా నల్ల జీలకర్రను వాడితే అనేక లాభాలను పొందవచ్చు.

## గుండెపోటుకు చెక్ పెట్టే ఈ ఫుడ్ ఐటమ్స్ గురించి మీకు తెలుసా..?




ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నాపెద్దా, ఆడామగ తేడా లేకుండా గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయి. నిత్యం కసరత్తులు చేసి ఫిట్‌గా ఉండే క్రీడాకారులు, ఎలాంటి గుండె జబ్బుల ఆనవాళ్లు లేని ఆరోగ్యవంతులు కూడా అకస్మాత్తుగా వచ్చే హార్ట్ ఎటాక్‌లతో, కార్డియక్ అరెస్ట్‌లతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఆకస్మిక గుండె రుగ్మతలకు చెక్‌పెట్టేందుకు కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉత్తమమైన ఆహార పదార్థాలు చేపలు, గుడ్లు. ఈ రెండింటిలోనూ ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీరు శాఖాహారులైతే చేపలు, గుడ్లకు బదులుగా డ్రై ఫ్రూట్స్ తినవచ్చు. డ్రై ఫ్రూట్స్‌లో కూడా ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులను నివారిస్తాయి. పప్పుధాన్యాలు, బీన్స్‌ను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి శరీరానికి పుష్కలంగా ప్రోటీన్‌ను అందించడంతోపాటు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడుతాయి. అదేవిధంగా సిట్రస్ జాతి పండ్లలో కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక పోషకాలు ఉంటాయి. సిట్రస్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. దాంతో ఆకస్మిక గుండెపోట్లు, కార్డియాక్ అరెస్ట్‌ల వంటివి జరగకుండా ఉంటాయి.

## నిమ్మ ఆకులను ఎలా ఉపయోగించాలంటే..

**ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!**



నిమ్మకాయల వల్ల మనకు ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసాన్ని చాలా మంది వేసవిలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. దీని వల్ల శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది. నిమ్మకాయల్లోని రసంలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా వ్యాధులను దరి చేరకుండా చేస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అయితే నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ చెట్టు ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. నిమ్మ ఆకులను ఉపయోగించి అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. నిమ్మ ఆకుల్లో సిట్రిక్ యాసిడ్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా చూస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి.

నిద్రలేమి సమస్యకు..: నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి నీటిలో వేసి మరిగించాలి. 10 నిమిషాలు మరిగాక స్టవ్‌ను ఆఫ్ చేసి నీళ్లను వడకట్టి ఆ నీళ్లు గోరు వెచ్చగా ఉండగానే కొద్దిగా తేనె కలిపి తాగేయాలి. ఈ నీళ్లను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుం ది. రాత్రి పూట ఈ నీళ్లను తాగితే మనస్సుకు విశ్రాంతి కలిగి నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ నీళ్లను సేవించడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అసిడిటీ సమస్య ఉన్నవారు మాత్రం ఈ నీళ్లను సేవించకూడదు. నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి చర్మం కనిపించే ప్రాంతాల్లో రాయాలి. దీంతో దోమలు దూరంగా పోతాయి. అలాగే ఇంట్లో కిటికీలు, తలుపులు, ఇతర ప్రదేశాల్లో నిమ్మ ఆకులను నలిపి చిన్నపాటి గిన్నెలో ఉంచితే ఈగలు, పురుగులు, బొద్దింకలు రాకుండా అడ్డుకోవచ్చు.

చర్మ సంరక్షణకు..: నిమ్మ ఆకులను కొద్దిగా నలిపి నీటిలో వేసి బాగా కలిపి ఆ నీళ్లతో స్నానం చేయాలి. దీంతో చెమట వాసన రాదు. దుర్వాసన రాకుండా అడ్డుకోవచ్చు. శరీరం చక్కని వాసనను అందిస్తుంది. ఇది మనస్సును కూడా రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. అలాగే చర్మం సంరక్షించబడుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి కాంతివంతంగా మారుతుంది. చర్మం మెరుస్తుంది. సహజసిద్ధమైన నిగారింపును పొందుతుంది. కొన్ని నిమ్మ ఆకులను నీటిలో వేసిమరిగించాలి. ఆ నీళ్లను సగం బకెట్ గోరు వెచ్చని నీటిలో పోసి కలపాలి. అనంతరం ఆ బకెట్‌లో పాదాలను మునిగేలా 15 నిమిషాల పాటుఉంచాలి. ఇలాచేస్తుంటే పాదాలకండరాలకు ప్రశాంత త లభిస్తుంది. పాదాలు, కాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా..: నిమ్మ ఆకులను సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు. నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సేకరించి ఒక స్ప్రే బాటిల్‌లో పోసి ఉపయోగించాలి. ఇంట్లో దుర్వాసన వస్తున్న చోట్లలో ఈ నీళ్లను స్ప్రే చేయాలి. దీంతో వాసన పోతుంది. రూమ్ అంతా పరిమళంతో నిండిపోతుంది. నిమ్మ ఆకులను బాగా నూరి మెత్తని పేస్టులా చేసి అందులో కాస్త తేనె, పెరుగు వేసి కలిపి ఫేస్ ప్యాక్‌లా తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి ఆరిన తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం మృదువుగా మారుతుంది. చర్మంపై అలర్జీలు వచ్చే వారు ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసి ఈ చిట్కాను ఉపయోగించాలి. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో పెరుగు కలిపి జుట్టుకు పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే చుండ్రు పోతుంది. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. ఇలా నిమ్మ ఆకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# కాలానికి తగ్గట్టే..

ఆహార అలవాట్లను కూడా.. కాలానికి తగ్గట్టుగా మార్చుకోవాలి. ఇష్టమైన వంటకమైనా.. సీజన్‌కు సెట్‌కాకుంటే పక్కన పెట్టేయాలి. లేదంటే, ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా, వేసవిలో కొన్ని కూరగాయలతో అనారోగ్యం పొంచి ఉంటుంది. కాబట్టి, ఎండకాలంలో ఏయే కూరగాయలు, వంటకాలు తినకూడదో తెలుసుకుంటే మంచిది. వంకాయ.. కూరగాయల్లో రారాజుగా పేరు. కానీ, వేసవిలో మాత్రం ఆరోగ్యానికి శత్రువు. వంకాయను వేడి కూరగాయగా చెబుతారు నిపుణులు. వేసవిలో దీన్ని తినడం వల్ల జీర్ణవ్యవస్థను బలహీనపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్ వంటి పొట్ట సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొందరిలో అలెర్జీలు కూడా రావొచ్చు. ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే కాలీఫ్లవర్.. ఎండల్లో శరీరానికి హాని కలిగిస్తుంది. ఇందులో అధిక మొత్తంలో సల్ఫర్ ఉంటుంది. ఇది శరీరంలో వేడిని పెంచుతుంది. ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలకూ దారితీస్తుంది.

మూత్రపిండాల సమస్యలు, రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా ఉన్నవారు వేసవిలో చేమదుంపలను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఆగ్జాలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది మూత్రపిం డాల పని తీరుపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, వేసవిలో డీహైడ్రేషన్ వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. అలాంటి కాలంలో చేమదుంపలు తింటే.. కిడ్నీలకు మరింత హాని కలుగుతుంది.

మాంసం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దాంతో, జీర్ణవ్యవస్థపై అధిక ఒత్తిడి పడుతుంది. ఇక శరీరం వేడిగా ఉండే



వేసవిలో మటన్ వంటకాలు తింటే.. శరీర ఉష్ణోగ్రత మరింతగా పెరుగుతుంది. కాబట్టి, వేసవిలో మాంసాహారాన్ని తగ్గించుకోవడం మంచిది. ఇక వేడివేడి కాఫీలు, టీలను కూడా తగ్గించాలి. ఇవి శరీర ఉష్ణోగ్రతను అమాంతం పెంచేసి, మరింత అసౌకర్యాన్ని కలిగిస్తాయి. వీటికి బదులుగా మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లను ఎంచుకుంటే బెటర్! వేసవి అంటేనే.. పచ్చళ్ల సీజన్. ముఖ్యంగా ప్రతి ఇంట్లోనూ మామిడికాయలతో పచ్చళ్లు పెట్టుకుంటారు. కానీ, ఈ కాలంలో వీటికి దూరంగా ఉండటమే మంచిది. పచ్చళ్లలో ఉప్పు, నూనె అధికంగా వాడతారు. ఉప్పు అధికంగా తీసుకుంటే.. శరీరం త్వరగా నీటిని కోల్పోతుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక, అధిక నూనె కూడా వేసవిలో అనారోగ్యానికి కారణమవుతుంది.

# కాఫీకీ ఓ టైముంది



కాఫీ తాగడం.. ఆరోగ్యానికి మంచిదే! కానీ, ఎప్పుడు తాగుతున్నాం? ఎంత తాగుతున్నాం? అనేది కూడా ముఖ్యమని అంటున్నారు అమెరికా పరిశోధకులు. గుండె, శరీరం మీద కెఫీన్, కాఫీ తాగే సమయం చూపించే ప్రభావాలపై ఓ పరిశోధన జరిగింది. అమెరికా నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సంస్థ.. దాదాపు పదేండ్లపాటు ఈ అధ్యయనం నిర్వహించింది. ఇందులో పాల్గొన్నవారు రోజుకు కనీసం ఒక్కసారైనా తీసుకునే ఆహారం, పానీయాలను క్షుణ్నంగా పరిశీలించింది. సర్వే సమయంలో సంభవించిన మరణాలను, వాటి కారణాలను నమోదు చేసింది. ఆయా డేటాలను విశ్లేషించి.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. వీరిలో 52 శాతం మందికి కాఫీ తాగే అలవాటు ఉంది. అందులోనూ 36 శాతం మంది ఉదయం మాత్రమే కాఫీ తాగుతుండగా.. మిగిలిన 16 శాతం మంది రోజులో అనేకసార్లు కాఫీ తాగుతారని చెప్పారు. అయితే, కాఫీ తాగనివారితో పోలిస్తే.. ఉదయంపూట కాఫీ తాగేవారికి ఏ కారణంతోనైనా మరణం సంభవించే ముప్పు 16 శాతం, గుండెజబ్బుతో మరణించే ముప్పు 31 శాతం తక్కువగా ఉంటున్నట్టు తేలింది. అయితే, రోజంతా రెండుమూడు సార్లు కాఫీ తాగేవారిలో ఇలాంటి ప్రయోజనాలేవీ కనిపించలేదని పరిశోధకులు వెల్లడించారు. మధ్యాహ్నం, సాయంత్రం కాఫీ తాగేవారిలో జీవ గడియారం క్రమం తప్పుతుందనీ, మెలటోనిన్ వంటి హార్మోన్ల మోతాదులు అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఫలితంగా ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి.. రక్తపోటు, గుండెజబ్బు ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.



# బత్తాయి పండ్లను లైట్ తీసుకోకండి..

## ఇవి మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు..

బత్తాయి పండ్లు.. చూసేందుకు అచ్చం నారింజ పండ్లలాగే ఉంటాయి. కానీ నారింజ పండ్లంత తియ్యగా ఉండవు. మరీ పుల్లగా కూడా ఉండవు. కానీ ఇవి రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను కలిగి ఉంటాయి. చాలా మంది రహదారుల పక్కన ఉండే జ్యూస్ సెంటర్లలో బత్తాయి రసం తాగేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఈ పండ్లు కాస్త తీపి, పులుపు రుచి కలిగి ఉంటాయి. చూసేందుకు పెద్ద నిమ్మ పండు సైజులో ఉంటాయి. బత్తాయి పండ్లనే స్వీట్ లైమ్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్ల గుజ్జు లేత పసుపు రంగులో ఉంటుంది. బత్తాయి పండ్లను చాలా మంది నేరుగా తింటారు. కానీ ఈ పండ్లను జ్యూస్‌గా తాగితేనే చాలా బాగుంటుంది. బత్తాయి పండ్ల రసాన్ని చాలా మంది ఇష్టంగా తాగుతారు. బత్తాయి పండ్లను తింటున్నా లేదా జ్యూస్‌ను తాగుతున్నా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

నోటి దుర్వాసనకు చెక్..: బత్తాయి పండ్లలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. జలుబు, జ్వరం వచ్చినప్పుడు రోజుకు 2 సార్లు ఈ పండ్ల జ్యూస్‌ను తాగాలి. దీంతో త్వరగా కోలుకుంటారు. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. చురుగ్గా మారుతారు. బత్తాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది దంతాలు, చిగుళ్లను దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది. బత్తాయి పండ్లను తింటే నోట్లో లాలాజలం అధికంగా స్రవించబడుతుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సులభంగా, త్వరగా జీర్ణం చేస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

మలబద్ధకం ఉండదు..: బత్తాయి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే మలబద్ధకం తగ్గుతుంది. రోజూ ఉదయం సుఖ విరేచనం అవుతుంది. బత్తాయి పండ్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు, ఆమ్లాలు విడుదల అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఏదైనా వ్యాధి వచ్చిన వారు బత్తాయి పండ్ల రసాన్ని సేవిస్తుంటే త్వరగా శక్తి లభించి రోగం నుంచి త్వరగా కోలుకుంటారు. ఉదయం జాగింగ్ లేదా వాకింగ్, యోగా, వ్యాయామం చేసిన అనంతరం ఒక గ్లాస్ బత్తాయి పండ్ల రసం సేవిస్తే శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. ఎంత పనిచేసినా నీరసం, అలసట రావు. బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా టీ, కాఫీ వంటివి తాగకుండా బత్తాయి పండ్ల రసం తాగితే ఎంతో మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

విరేచనాల నుంచి ఉపశమనం..: బత్తాయి పండ్లలో ఉండే ఆమ్లాలు జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. అజీర్తితో బాధపడేవారికి బత్తాయి రసం ఔషధంగా పనిచేస్తుంది. బత్తాయి పండ్లలో ఉండే పొటాషియం విరేచనాలను తగ్గిస్తుంది. బాధితులు త్వరగా కోలుకునేలా చేస్తుంది. కామెర్లు వచ్చిన వారు ఈ పండ్ల రసం తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. వాంతులు, తలతిరగడం వంటి సమస్యలు ఉన్నవారు బత్తాయి పండ్ల రసం తాగితే మంచిది. గొంతు సంబంధ ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు బత్తాయి రసం తాగితే త్వరగా ఉపశమనం లభిస్తుంది. రోజూ ఈ జ్యూస్‌ను సేవించడం వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బ్లడ్ క్లాట్స్ కరిగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా బత్తాయి పండ్లు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. కనుక ఇవి కనబడితే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.

# ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు చేపట్టిన 48 గంటల దీక్షకు మద్దతుగా మంగళవారం సుల్తానాబాద్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 15,000 కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్,మండల ప్రధానకార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండే శంకరయ్య, యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు మల్క భాగ్యలక్ష్మి , ఓబీసీ మోర్చా అధ్యక్షులు వడ్లకోండ మహేష్ గౌడ్, నాయకులు తీగల అశోక్ గౌడ్, బండారి లత, నల్లవెల్లి శంకర్, ఆకుల శ్రీనివాస్ , దాసరి వెంకటేష్, కనుకుంట్ల జోగేందర్, వడ్లకొండ శశివర్ధన్, దాసరి పూర్ణ చందర్, ఆగండ్ల శంకర్, నూనె మహేష్ పటేల్, కరెంగుల హరీష్, సుబ్బని సురేష్, ఆకుల లక్ష్మణ్, నేరెళ్ల శ్రీనివాస్, సాయి ఈర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు....

# ఎంపీ అరవింద్ పుట్టినరోజు ఘనంగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభం..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని 7వహొహొవార్డ్ గోసంగి సంఘ భవనం లోమంగళవారం బిజెపి ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో మంగళవారం జరిగినహొహొడాక్టర్ వైష్ణవ్ డాక్టర్ నవ్యహొహొవారిచే ఉచిత వైద్య శిబిరం ఘనంగా జరిగింది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావుహొమాట్లాడుతూ వార్డులో ఎలెక్షన్ సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని 24గంటలు వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రతి 5నెలలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తానని ఇచ్చిన వాగ్దానాన్ని కట్టుబడి మానాయకుడు మా ఎంపీ పుట్టినరోజు ఇంతమంచి రోజున ఎంపీ ధర్మపురి అరవింద్ పుట్టినరోజు సందర్భంగా వార్డు ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఈరోజు నుండి వార్డు ప్రజలకు అందుబాటులో ప్రీతి 5నెలలకు ఒక సారి శిబిరాన్ని ప్రారంభించాము ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావుహొహొరాచకొండ యాదగిరి బాబు పుదరి అరుణ పట్టణ అధ్యక్షులు దొనికెల నవీన్‌హొహొనరేందర్ రెడ్డిహొహొసదాశివ మిట్టపెల్లి కృష్ణమూర్తిహొహొజంగుల అనిల్‌హొహొపాసుకంటి శ్రీను సంకు ప్రసాద్‌హొహొబోగ దత్తుహొహొఆనంద్ క్రాంతిహొహొజగదీశ్వర్ తైతరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సామాగ్రి పంపిణీ..

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్, గ్లాసులు తన సొంత ఖర్చులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ మమ్మల్ని గెలిపించిన గ్రామ ప్రజలకు తాము రుణపడి ఉన్నామని అన్నారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం తమ వంతు సహాయం ఎప్పుడు ఉంటుందని ఆమె అన్నారు. ,మంథని నియోజకవరగంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంచి అల్పాహారం ఇస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు కి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ప్రోత్సాహం తో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు



# పేదల అభ్యున్నతికి జీవితాం తం కృషి చేసిన మహనీయుడు బి.పి.మండల్..

## బిఆర్ఎస్ సీనియర్ నేత.. మాజీ కార్పొరేటర్.. దాస్యం విజయ్ భాస్కర్




**సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

సామాజిక న్యాయం, వెనుక బడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు…బి.పి. మండల్ 109వ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ భాస్కర్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దాస్యం విజయ భాస్కర్ మాట్లాడుతూ, బి.పి. మండల్ వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు చేసిన కృషి భారత సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నా రు. మండల్ కమిషన్ ద్వారా బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన సేవలను స్మరించు కుంటూ, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దాస్యం విజయ భాస్కర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్,సల్వాజి రవీందర్, పోలేపల్లి రామ్మూర్తి, గొట్టే పుల్లయ్య,బరిగల వినయ్, మొటిక రాజు,పబ్బోజు శ్రీకాంత్ చారి,గంద్రకోట రాకేష్ యాదవ్, తక్కెళ్ళపల్లి వినీల్ రావు, తాడిశెట్టి క్రాంతి, చాగంటి రమేష్, గొల్లపల్లి వీరస్వామి, విజయ నాయక్, స్నేహిత్, కీర్తి కిరణ్, ఖాజా పాషా, బోడ కిషన్ మరియు తదితరులు పాల్గొని బి.పి. మండల్ కి ఘన నివాళు లర్పించారు.

# సారంపల్లి మల్లారెడ్డి లాంటి గొప్ప ప్రజా నాయకున్ని కోల్పో వడం అత్యంత బాధాకరం : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**సాయి… ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రైతు ఉద్యమ నాయకుడు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మృతి దేశ రైతాంగ ఉద్యమాలకు తీరని లోటని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సీపీఎం కార్యాల యం ఎంబి భవన్ లో సారంపల్లి మల్లారెడ్డి భౌతిక కాయనికి రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డితో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. జీవితమే పోరాటంగా భావించి ప్రతిక్షణం వ్యవసాయ రంగ అభివృద్ధికి పరితపించిన సారంపల్లి మల్లారెడ్డి నిబద్ధత కలిగిన రైతు ఉద్యమ నాయకు డని తెలిపారు. అఖిల భారత రైతు సంఘం,కమ్యూనిస్ట్ నేత గా రైతాంగ సమస్యలపై అనేక ఉద్యమాలు చేశారని గుర్తుచేసుకున్నారు.

1987లో రాజకీయాలలోకి వచ్చిన నాటి నుండి నా వెన్నంటే ఉ ంటూ నన్ను అన్ని రకాలుగా ప్రోత్సహించిన వారిలో అత్యంత ప్రథముడు సారంపల్లి మల్లారెడ్డిని వెల్లడించారు. మల్లారెడ్డి తో కలిసి



అనేక ఉద్యమాలలో కలిసి పాల్గొన్నానని, అన్ని ఉద్యమాలకు మల్లారెడ్డి నన్ను కన్వీనర్ గా ముందు వరుసలో నిలిపి రాజకీయ ఎదుగుదలకు సహకరించారని పేర్కొన్నారు. మల్లారెడ్డి లాంటి గొప్ప ఉద్యమ నాయకున్ని కోల్పోవడం అత్యంత బాధా కరమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మల్లారెడ్డి మరణం భారత రైతాంగ ఉద్యమానికి, సీపీఎం పార్టీకి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని లోటని అభివర్ణించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలి..

## రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి






**సాయి… ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టు లకు సంబంధించిన భూసేక రణ, పునరావాస చర్యలు, అటవీ అనుమతులు, భూబా ధితులకు పరిహారం చెల్లింపుల పురోగతిపై నీటిపారుదల, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం అన్నీ జిల్లాల కలెక్టర్ లతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. జలసౌధలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా వారీగా ప్రత్యక్షంగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమీక్షలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమ తులు, పునరావాస చర్యలు, పరిహారం చెల్లింపులపై సమ గ్రంగా సమీక్షించారు.

ఈ వీసీ లో కలెక్టరెట్ నుండి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొ న్నారు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ,అటవీ అనుమతు లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో…అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ప్రాజెక్టుల వారీగా, జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమ తుల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక శాఖ నుంచి కలెక్టర్ల పిడి ఖాతాలకు జమ అయిన నిధులు, భూబాధితులు, అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికే చెల్లించిన పరిహారం వివరాలను సమీక్షించారు.

కలెక్టర్ల పిడి ఖాతాల్లో నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ చెల్లింపులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను గుర్తించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి భూబాధితుడికి పరిహారం సకాలంలో అందేలా స్పష్టమైన గడువుతో కార్యా చరణ ప్రణాళిక రూపొందిం చాలని సూచించారు. భూసేక రణ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, అటవీ అనుమతుల విషయంలో శాఖల మధ్య సమన్వయం పెంచి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి తెలిపారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రాజెక్టుల పురోగతికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లా డుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబం ధించి హనుమకొండ జిల్లాలో 647 ఎకరాల భూసేకరణకు సంబంధించిన ప్రక్రియ వేగంగా కొనసాగు తోందని తెలియ జేశారు. భూ సేకరణకు సంబంధించిన అవార్డుల ప్రక్రియ కూడా కొనసాగు తుందన్నారు.

# కొరెగట్టు అంజన్న స్వామి ఆలయంలో ఘనంగా మహా అన్నప్రసాద కార్యక్రమం..

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి మండలం కొరెగట్టు అంజన్న స్వామి దేవాలయంలో ప్రతి నెల చివరి మంగళవారం నిర్వహించే మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు అశోక్ శర్మ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ప్రతి నెల చివరి మంగళవారం అంజన్న స్వామి దేవాలయంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భక్తుల సహకారంతో నిరంతరంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

శ్రావణమాసం సందర్భంగా మంగళవారం అంజన్న స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కిటకిటలాడగా, అంజన్న స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతి నెలా చివరి మంగళవారం నిర్వహిస్తున్న అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కామాఖ్య గుడి సతీష్ బావాన్ని ఘనంగా సన్మానించారు.

# కరాటే పోటీల్లో సింగరేణి విద్యార్థినికి బంగారు పతకం




**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి ఆదివారం నిర్వహించిన 5వ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే అండ్ కుంఫు,ఛాంపియన్‌షిప్-- 2026 పోటీలలో బిఎంఆర్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఏ. వినూత్న, సింగరేణి పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని వినూత్నను పాఠశాల హెడ్‌మాస్టర్ కరస్పాండెంట్ అశోక్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, క్రీడలతో పాటు విద్యలోనూ రాణించేలా ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థిని వినూత్నకు హృదయపూర్వకఅభినందనలు తెలియజేశారు.

# బీసీల రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ : మాజీ ఎమ్మెల్యే మధూకర్



**టీ.సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక సాక్షి మంథని రూరల్ రిపోర్టర్**

వెనుకబడిన తరగతుల రిజర్వేషన్‌లు కల్పించిన మహనీయుడు బీపీ మండల్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కొనియాడారు. బిందేశ్వరి ప్రసాద్ జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందేశ్వరి ప్రసాద్ మండల్ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్‌గా పనిచేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో విద్యాసంస్థలలో ప్రవేశాలలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన తన నివేదిక ద్వారా చేసిన నివేదిక 'మండల్ కమిషన్ నివేదిక'గా చరిత్ర సృష్టించిందని వివరించారు. ఆనాడు ఆయన చేసిన పోరాటాల ఫలితంగానే ఈనాడు బీసీల రిజర్వేషన్‌లు పొందుతున్నారని, ఆయనను ప్రతి బీసీ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# హైదరాబాదులో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ పిఎసి సమావేశం



**టీ.సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక సాక్షి మంథని రూరల్ రిపోర్టర్**

హైదరాబాద్ గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ పిఎసి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి శాఖ మినిస్టర్ శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు. ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి. గోదావరిఖని మున్సిపాల్టీ చైర్మన్. మరియు మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com